

ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక
Bullet
Edition
శుక్రవారం 30 జనవరి 2026
www.prajaswaramdailly.com
2 PM

# జియో హాట్‌స్టార్‌లో 'ది రాజాసాబ్'




టాలీవుడ్, ప్రజాస్వరం
జియో హాట్‌స్టార్ వేదికగా ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో వచ్చిన ఫాంటసీ హారర్ కామెడీ చిత్రం 'ది రాజాసాబ్' ఫిబ్రవరి 6 నుంచి స్ట్రీమింగ్ కానుంది. . సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. ఈ మేరకు సంస్థ అధికారిక ప్రకటన చేసింది

# ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ పూర్తి చేసిన సీఎం రేవంత్ రెడ్డి






ప్రపంచం, ప్రజాస్వరం
హార్వర్డ్ కెన్నెడీ స్కూల్‌లో ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌ని రేవంత్ సహా మరో 62 మంది విద్యార్థులు పూర్తి చేశారు. ఈ మేరకు విద్యార్థులకు హార్వర్డ్ అధ్యాపకులు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమం 21వ శతాబ్దంలో నాయకత్వం అంశంపై నిర్వహించబడింది. రోజూ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు బిజీ షెడ్యూల్‌తో తరగతులు జరిగాయి. అంతర్జాతీయ ప్రమాణాలతో రూపొందించిన ఈ శిక్షణలో పాలన, విధాన రూపకల్పన, ప్రజా పరిపాలనలో ఆధునిక సవాళ్లు, నాయకత్వ నైపుణ్యాలపై విస్తృతంగా చర్చించారు.

# మరోసారి కేసీఆర్‌కు సిట్ నోటీసులు



హైదరాబాద్, ప్రజాస్వరం
మరోసారి కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వనుంది. సిట్ చీఫ్ నేతృత్వంలో అధికారులు భేటీ అయ్యారు. కేసీఆర్‌ను హైదరాబాద్‌లోనే విచారించనున్నారు. కానీ, ఎర్రవెల్లి ఫామ్‌హౌస్‌లో విచారించే అవకాశాలు లేవని సమాచారం. గురువారం సిట్ అధికారులు ఇచ్చిన నోటీసులపై కేసీఆర్ ఇప్పటికే స్పందించారు. శుక్రవారం మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల చివరి రోజు దృష్ట్యా సిట్ విచారణకు హాజరు కాలేనన్నారు. తదుపరి విచారణ తేదీని మీరే నిర్ణయించాలని ఇన్వెస్ట్ గేషన్ ఆఫీసర్ కి విజ్ఞప్తి చేశారు. సీఆర్పీసీ సెక్షన్ 160 ప్రకారం ఇంటి వద్దే విచారణ జరపాలని అభ్యర్థించారు.

# మేళ్లచెరువుకు హైడ్రా అండ



**సరిహద్దులను గుర్తించిన ప్రత్యేక బృందాలు**

**కంచె వేసేందుకు ఏర్పాట్లు**

జిన్నారం, ప్రజాస్వరం
రామచంద్రాపురం మండలం తెల్లాపూర్ మేళ్లచెరువు రక్షణకు హైడ్రా నడుం బిగించింది. శుక్రవారం తెల్లవారు జామునే పోలీసులతో కలిసి ప్రత్యేక బృందాలు చెరువు సరిహద్దులను గుర్తించాయి. కంచె వేసేందుకు ఏర్పాట్లు చేశారు. గతంలో కొందరు ఎఫ్టీఎల్ పరిధిలో మట్టిని పోసి చెరువును ఆక్రమించే ప్రయత్నం చేశారు. సమస్యను గ్రామస్థులు హైడ్రా దృష్టికి తీసుకువచ్చారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంబంధిత వ్యకులను హెచ్చరించినా తీరు మారలేదు. దీంతో రంగంలోకి దిగిన హైడ్రా చర్యలకు ఉపక్రమించింది. కొల్లూరు పోలీసులు, హైడ్రా ప్రత్యేక విభాగం బందోబస్తు నిర్వహించింది.

# స్వాతంత్ర్యాన్ని అందించిన మహనీయుడు గాంధీ

హైదరాబాద్, ప్రజాస్వరం

- సీఎం రేవంత్



జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా నివాళులు అర్పిస్తూ పోస్టు చేశారు. అహింసను ఆయుధంగా, సత్యాన్ని మార్గంగా చేసుకుని భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని అందించిన మహనీయుడు మహాత్మాగాంధీ అని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు.

# ప్రముఖ నటుడు జయరామ్ను విచారించిన సిట్



చెన్నై, ప్రజాస్వరం
శబరిమల ఆలయ బంగారం తాపడాల అదృశ్యం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కుంభకోణానికి సంబంధించి ప్రముఖ నటుడు జయరామ్ ను చెన్నైలోని ఆయన నివాసంలో సిట్ విచారించినట్లు సమాచారం. కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఉన్నికృష్ణన్ పొట్టి 2019లో నిర్వహించిన పూజల్లో జయరామ్ పాల్గొన్న వీడియోలు ఇటీవలే వెలుగులోకి వచ్చాయి. ఉన్నికృష్ణన్ కు, జయరామ్ కు మధ్య ఏవైనా ఆర్థిక లావాదేవీలు జరిగాయా అనే కోణంలో సిట్ విచారించినట్లు తెలిసింది.

# మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య

**ఇద్దరు యువకుల వేధింపులు**

**గడ్డిమందు తాగి బలవన్మరణం**

వరంగల్, ప్రజాస్వరం



వరంగల్ ఏఆర్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న పర్వతగిరి మండలం సీత్యతండాకు చెందిన అనిత అనే మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకుంది. ఇద్దరు యువకుల వేధింపులు తట్టుకోలేక గడ్డి మందు తాగి బలవన్మరణం చెందింది. రాజేందర్, జబ్బార్‌లాల్‌పై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పెళ్లి పేరుతో బంధువు రాజేందర్ నుంచి అనితకు వేధింపులకు గురయ్యారు. రాజేందర్‌తో పెళ్లికి అనిత బంధువులు నిరాకరించారు. దీంతో అనిత స్నేహితుడు జబ్బార్‌లాల్‌ను రాజేందర్ రెచ్చగొట్టించారు. అనితను డబ్బుల కోసం జబ్బార్ లాల్ బ్లాక్ మెయిల్ చేశాడు. ఈ పరిణామాలతో గడ్డి మందు తాగి బలవన్మరణానికి పాల్పడింది.

## ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై

# విచారణ వాయిదా

హైదరాబాద్, ప్రజాస్వరం
ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై కౌశిక్ రెడ్డి, ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఇతరులు వేసిన అనర్హత పిటిషన్‌పై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారణ చేపట్టారు. మున్సిపల్ ఎన్నికలు ఉన్నందున్న వచ్చేనెల 20 వరకు మహేశ్వర్ రెడ్డి రెడి గడువు కోరారు. దీంతో 17న విచారించాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నిర్ణయం తీసుకొన్నారు. . సుప్రీంకోర్టు ఆదేశాలతో ఈ విచారణను స్పీకర్ చేపట్టారు. పెండింగ్‌లో ఉన్న 3 అనర్హత పిటిషన్లపై గతంలోనే సుప్రీంకోర్టు వివరణ కోరింది. విచారణ జరిపి రెండు వారాల్లో నివేదిక ఇవ్వాలని స్పీకర్‌ను ఆదేశించింది.





# కామారెడ్డి జిల్లాలో చిరుత కలకలం

కామారెడ్డి, ప్రజాస్వరం

కామారెడ్డి జిల్లాలో చిరుత కలకలం రేపింది. మద్నూర్ మండలం మేనూరులో చిరుత కనిపించింది. ఓ రైస్‌మిల్లులో చిరుత సంచరిస్తున్న దృశ్యాలు సీసీటీవీ కెమెరాలో రికార్డు అయ్యాయి. చిరుతను చూసి మిల్లులో కార్మికుడు దాక్కున్నాడు. బోను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశాడు.

# ఈఏపీ సెట్ షెడ్యూల్ విడుదల

హైదరాబాద్, ప్రజాస్వరం




తెలంగాణ ఈఏపీ సెట్ దరఖాస్తుల షెడ్యూల్ విడుదలైంది. ఫిబ్రవరి 19 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించనున్నారు. దరఖాస్తుల స్వీకరణకు ఏప్రిల్ 4 తుది గడువు. జేఎన్‌టీయూ ఆధ్వర్యంలో మే 4 నుంచి 11 వరకు ఈఏపీసెట్ నిర్వహించనున్నారు.